కొణిజర్ల : మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్, హారతిఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు, హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న మదన్‌లాల్

ఆశీర్వదించండి అండగా ఉంటా: మదన్‌లాల్

◆ **సింగరాయపాలెం రామాలయంలో మదన్‌లాల్ పూజలు**

కొణిజర్ల, నవంబర్19: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదిస్తే అన్ని రకాలుగా మీకు అండదండగా ఉంటానని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని సింగరాయపాలెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. గ్రామ పొలిమేరల్లో భారీగా హాజరైన శ్రేణులు పూలవర్షంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం స్థానిక రామాలయంలో పూజలు నిర్వహించి సింగరాయపాలెం, అల్లీపురం గ్రామాల్లో పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై తనకు అవగాహన ఉందని, కేసీఆర్ ఆశీర్వాదంతో మరోమారు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం దక్కిందన్నారు. స్థానిక మహిళలు హారతి ఇచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వై.చిరంజీవి, ఏలూరి శ్రీనివాసరావు, కిలారు మాధవరావు, జడ్పీటీసీ పోట్ల కవిత, అనుమోలు శ్రీనివాసరావు, చల్లగుండ్ల నరసింహారావు(బుజ్జి), పాముల వెంకటేశ్వర్లు, దొడ్డపునేని రామారావు, చల్లా మోహన్‌రావు, వడ్లముడి శివ, రావుల వెంకయ్య, మట్టా బాబు, దుగ్గిన్ని శ్రీను, అలవాల తిరుమలరావు, కిలారు కిరణ్, జడ మల్లేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

వైరాటౌన్, నవంబర్19 : వైరా మండలం కొండకొడిమ గ్రామ సర్పంచ్ దొంతెబోయిన శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీని వీడి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బానోతు మదన్‌లాల్ సర్పంచ్ దొంతెబోయిన శ్రీనివాసరావుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, ముళ్లపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, కాపా మురళీకృష్ణ, మాదినేని రాంనారాయణ, నల్లబోలు వెంకటరెడ్డి, తన్నీరు కిశోర్, నందిగామ మనోహర్, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, యండ్రాతి గోపాలరావు, మాతంగి వెంకటేశ్వరరావు, నరేశ్, ప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి బీఆర్ఎస్‌కు విశేష స్పందన

కారేపల్లి,నవంబర్ 19 : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. విశ్వనాథపల్లి గ్రామపంచాయతీలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, కారేపల్లిలో యువనాయకులు ఆదెర్ల రామారావు, చెవుల చెందుల ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అదే విధంగా గత పదేండ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు,ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,ఎన్నిక మేనిఫేస్టో గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు సిద్ధంశెట్టి చిన్నాగయ్య, షేక్ ఖాజావలి, సురభి సాగర్, షేక్ పాషా, సిద్దంశెట్టి చంద్రయ్య, పద్మారావు ,ఎం.డీ.హనీఫ్, ఖలీల్‌ఉల్లాఖాన్, ఉపేందర్, రాజగురు, వినీత్ ,శ్రీను, రాములు, సాంబ, రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైరారూరల్, నవంబర్19 : వైరా మండలం సిరిపురం(కెజి) గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రతిఒక్కరిని కలిశారు. పూసలపాడు గ్రామ ప్రచారంలో కారు గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి మదన్‌లాల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కామినేని శ్రీనివాసరావు, మోరంపూడి బాబు, ఐనాల కనకరత్నం, నారపోగు అయోధ్య, పూర్లకంటి రవి, పుచ్చకాయల బాబు, మట్టూరి సత్యనారాయణ, షబ్బీర్, షేక్ జమాల్, వేముల నాగేశ్వరరావు, శెట్టిపల్లి శ్రీను, గుంటుపల్లి ముఖేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైరాటౌన్ : బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మదన్‌లాల్, వైరారూరల్ :ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కారేపల్లి: విశ్వనాథపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఆత్మకమిటీ చైర్మన్, నాయకులు, కారేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయండి

వైరా టౌన్, వైరారూరల్, నవంబర్19 : వైరా మండలం దాచాపురం గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 21న మంగళవారం వైరాలో జరగనున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకుడు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరు కావాలని కోరారు. సమావేశంలో నాయకులు ముళ్లపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని ప్రసాద్, కాపా మురళీకృష్ణ, తన్నీరు కిషోర్, మోరంపూడి ప్రసాద్, మాదినేని సునీత, రాంనారాయణ, దొంతెబోయిన వెంకటేశ్వరరావు, లాల్‌మహ్మద్, ఏదునూరి శ్రీను, మరికంటి శివ, నందిగామ మనోహర్, షేక్ బీబా, ఐలూరు కృష్ణారెడ్డి, గూడూరు రామశేషిరెడ్డి, ముక్కర పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ : ముగ్గురికి గాయాలు

బోనకల్లు, నవంబర్19: రావినూతల గ్రామసమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా వత్సవాయికు చెందిన మహంకాళి రామారావు కొత్తగూడెంకు వెళ్తుండగా రావినూతల సమీపంలో బోనకల్లు నుంచి నారాయణపురం వెళ్తున్న నరసింహశెట్టి నరేశ్, కొత్త బ్రహ్మారావు మరో ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో వారికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులకు ప్రథమ చికిత్స నిర్వహించి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అన్న గెలుపు కోరుతూ తమ్ముడి ప్రచారం

ముదిగొండ నవంబర్ 19 : మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ గెలుపును కాంక్షిస్తూ ఆయన తమ్ముడు రవికుమార్ ఆదివారం ప్రచారం చేశారు. సువర్ణాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మట్లాడుతూ దళితులే కాకుండా అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ సీఎం కావాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తోట ధర్మారావు, కొట్టె ఉపేందర్, అపర్ణ, చింతల నర్సయ్య, చేకూరి రాంబాబు, సాయిలు, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

ఓటు అభ్యర్థిస్తున్న లింగాల రవికుమార్

నాయకులు ఎన్నికల నిబంధనలు పాటించాలి

కారేపల్లి, నవంబర్ 19 : ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పుష్పాల రామారావు హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆదివారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకే నిర్వహించాలన్నారు. ప్రచారంలో ఎటువంటి అనుమతులు లేకుండా బాణాసంచా కాలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

కారేపల్లిక్రాస్ రోడ్‌లో ముమ్మర తనిఖీలు

కారేపల్లి,నవంబర్ 19: కారేపల్లి క్రాస్‌రోడ్‌లోని అంతర్‌జిల్లా చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి,కామేపల్లి ఎస్సైలు పుష్పాల రామారావు,ప్రవీణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు.ఖమ్మం–ఇల్లెందు ప్రధాన రహారిపై వెళ్లే ప్రతీ వాహనాన్ని ఆపి క్షణ్ణంగా తనిఖీ చేశారు.అదే విధంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకుల బ్యాగులు, సంచులను తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ సిబ్బందికి వాహనదారులు సహకరించాలని కోరారు.

వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు